# సైన్స్ ఎక్స్ప్రెస్ వాతావరణ చర్య ప్రత్యేకము

సైన్స్ ఎక్స్ప్రెస్ ఒక వినూత్న మొబైల్ ప్రదర్శనతో కూడిన 16 భోగీలు కలిగిన AC రైలు, సైన్స్ & టెక్నాలజి శాఖ (DST) కొరకు భారతీయ రైల్వే శాఖ కష్టమ్ పద్దతిలో నిర్మించారు. ఈ వినూతన మొబైల్ ఎక్స్పోను అక్టోబర్ 2007 న DST చే ప్రారంబించబడి మరియు అప్పటినుండి విశేష స్పందనతో 473 ప్రాంతాలలో ప్రయాణించి, సగటున 3-4 రోజులు గడుపుతూ మరియు ఇప్పటివరకు, 1650 ప్రదర్శన దినాలు, 1.60 కోట్ల (1.60 మిలియన్) కంటే అదికంగా ప్రజలు, ప్రముఖంగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు దీనిని సందర్శించారు. దీని వలన "సైన్స్ రైలు" అతిపెద్దదైన, పొడవైన మొబైల్ విజ్ఞాన ప్రదర్శన గా భారతదేశంలో ప్రయాణించి, తన మేల్కొల్పు నుండి పలు రికార్డులు నెలకొలిపి, 6 సార్లు లిమ్కా బుక్ రికార్డులు నెలకొల్పింది.

విజయవంతంగా 8 సార్లు భారతదేశ పర్యటన అనంతరం, సైన్స్ రైలు వాతావరణ మార్పు(CLIMATE CHANGE) అంశంపై పునః ననిర్మించబడి భారతీయ రైలు పట్టాలపై " విజ్ఞాన రైలు వాతావరణ చర్య ప్రత్యేకము " (SECAS) గా ప్రయాణిస్తుంది. ఇది ఒక ప్రత్యేక చొరవ కలిగి సైన్స్ & టెక్నాలజి శాఖ, పర్యావరణ, అటవీ & వాతావరణ మార్పు (MOEFCC) మంత్రింత్వ శాఖ మరియు రైల్వే మంత్రిత్వ శాఖ, భారత సర్కారు, సహకారం తో నడుపబడుతుంది.

15 అక్టోబర్ 2015 న ఢిల్లీ సఫ్దర్జంగ్ రైల్వే స్టేషన్ నుండి డా. హర్షవర్ధన్, గౌ,, మంత్రివర్యులు సైన్స్ & టెక్నాలజి మరియు ఎర్త్ సైన్స్ ; శ్రీ. సురేశ్ ప్రభాకర్ ప్రభు, గౌ,, రైల్వే మంత్రివర్యులు ; శ్రీ. అనిల్ మధవ్ దవె, గౌ,, మంత్రివర్యులు పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మరియు పలువురు ప్రముఖులు మరియు అతిధుల సమక్షంలో SECAS కు పచ్చజెండా ఊపడం జరిగింది.

SECAS తన నవీన దశలో, 7 నెలలలో, 20 రాష్ట్రాలలో, 64 ప్రాంతాలలో, కలిపి 19,000 km భారతదేశంలో ప్రయానించడానికి షెడ్యూలు లిఖించబడింది. ఈ కళాత్మక ప్రదర్శన సంఘంలోని /సమాజంలోని పలు వర్గాలను, ముఖ్యంగా విద్యార్థులను చైతన్యపరచడానికి, వాతావరణ మార్పుతో తలపడుటకు అనుసరణ మరియు ఉపశమనపు పద్దతులు ఎలా ఉపయోగపడును, అనే అంశాలను తెలియపరచును.

వాతావరణ మార్పు అనునది పర్యావరణపు సమస్య, సమీప మరియు సుదీర్ఘ కాలములకు ప్రభావం చూపుతుంది. ఆహార ఉత్పత్తిని కుంటు పరిచే వాతావరణ నమూనాల బదిలీల నుండి, విపత్తును పెంచే అతివృష్టి కి కారణమైన సముద్ర తలపు పెరుగుదల, వాతావరణ మార్పు ప్రభావాలు కేవలం దరిత్రిపైనే కాక అపూర్వమైన పరిధిని కలిగి పేద మరియు అట్టడుగు వర్గాల ప్రజలపై తీవ్రంగా ప్రభావం చూపుతుంది, అయినప్పటికి వాతావరణ మార్పుపై మరియు దాని ప్రభావాలపై మనకు గల అవగాహన అతి స్వల్పము.

2015, వాతావరణ మార్పు కు ఒక నిర్ణయాత్మక సంవస్సరం, 190 దేశాల నేతలతో ప్యారిస్ నగరంలో కలసి చర్చించి ఒక అనుచితమైన ఒప్పందం కొరకు 21 వ పార్టీల సమావేశంలో (COP-21) నుండి 1992 UNFCCC (UNITED NATIONS FRAMEWORK CONVENTON ON CLIMATE CHANGE) మరియు 11 సెషన్ లో పార్టీల సమావేశంలో (CMP-11), 1997 క్యోటో ప్రోటోకాల్ గూర్చి చర్చించడమైంది. దీనికొరకు సైన్స్ ఎక్స్ప్రెస్ ను, పునః నిర్మించి వాతావరణ మార్పు పై అవగాహన పెంపొందించే దిశగా,

గమనించిన మరియు జరగబోయే ప్రభావాలు, మరియు కలుగు పలు ప్రభావాల గురించి తెలియపరచటమైనది. ఇందుపూర్వము 3 దశలలో సైన్స్ ఎక్స్ప్రెస్ ను DST & MOEFCC మిశ్రమంగా నడుపబడి భారతదేశపు విశాలమైన జీవవవైవిద్యమును చూపించబడినది. ఇందువలన వాతావరణ మార్పు అనే అంశంకు మార్చుట వలన భారతదేశం కాక పృధ్వీ యొక్క జీవవైవిధ్యము ఏ విధంగా నష్టపోతుందో తెలుపుటకు ఈ వేదిక సబబుగా తోచును.

SECAS యొక్క 16 భోగీలలో, 8 భోగీలను CENTRE FOR ENVIRONMENTAL EDUCATION (CEE), MOEFCC ల తరుపున నిర్మించి, ఈ విషయాలను కేవలం వివరాలకు మాత్రమే కాకుండా కేస్ స్టడీస్ మరియు వాతావరణ చర్యకు సంబందించిన పలు వివరాలు, వాటి యొక్క విజ్ఞానము, ప్రభావాలు, అనుసరణ కార్యాలు, ఉపశమన సూచీలు మరియు చేపట్టిన పాలసీ లు, వీటి వలన ఈ విషయాలను అర్థంచేసుకోవడం విధ్యార్ధులకే కాక సామాన్యులకు కూడా వీలుపడుతుంది.

ఈ విశాలమైన అంశంను ఒక్కొక ప్రదర్శన భోగీలలో ఈ కింది విధంగా తెలుపబడుతుంది.

భోగి-1: వాతావరణ చర్య ప్రత్యేకము—వాతావరణమును ఒక సిస్టమ్ లాగా అర్ధం చేసుకొనుట, హరిత గృహ ప్రభావము మరియు ప్రస్తుత మార్పు వాతావరణంలో మనిషి కార్యకలాపాల వలన జరుగుతుందో, వాటికి గల కారణాలకు సంబందించిన ముఖ్య వివరాలు ఇవ్వబడింది.

భోగి-2: వాతావరణ మార్పు ప్రభావాలు- ఉష్ణోగ్రత ఎలా పెరుగుతుందో, వర్ష రుతువులో మార్పులు, సముద్రపు నీటి పెరుగుదలను గుర్తించడంలో, ముఖ్య విభాగాలైన నీరు, వ్యవసాయం, అడవులు మరియు జీవవైవిధ్యం, మనిషి ఆరోగ్యం మరియు వాటి ప్రభావాలను తగ్గించు మార్గాలు.

భోగి-3&4: అనుసరణ అంశాలు మరియు దైనందిన జీవనంలో ఉదాహరణలు, అనుసరణ విధానాలు మరియు ఫీల్డ్ లో జరిగిన కథలు. పట్టణ మరియు గ్రామీణ విధానంలో అనుసరణ అవకాశాలు మరియు భారత్ చేపట్టనున్న అనుసరణ విధానాలు.

భోగి-5&6: ఉపశమనము: ఉదాహరణలతో కూడిన నిర్వచనము మరియు అంశాలు, సంతులతను పునఃనిర్మించటంపై ఒత్తిడి, ఇంకుడు(SINK)ను పెంపొందించుట మరియు పునః నిర్మించదగిన శక్తి టెక్నాలజి లను ఉపయోగించి ఉద్గారాలను తగ్గించుట. ఇండియా చేపట్టుతున్న పలు విధానాలు మరియు కార్బన్ ను తగ్గించు విధానాలు & పునఃనిర్మించ దగిన శక్తి ఫూట్ ప్రింట్స్ను పెంచుటకు లక్ష్యాలు.

భోగి-7: వాతావరణ మార్పు పై అంతర్జాతీయ ఒప్పందాలు – UNFCCC, IPCC మరియు అంతర్జాతీయ పరంగా ఒప్పుకున్న కార్యాలు మరియు లక్ష్యాలు. సమతను విపులీకరించుట మరియు ఒకటైన మరియు వేర్వేరు కర్తవ్యాలు, క్యోటో ప్రోటోకాల్ మరియు ముఖ్య COP సదస్సుల యొక్క ఫలితాలు, మొ...

భోగి-8: హ్యాండ్ ప్రింట్(HAND PRINT) : స్కూల్, రోడ్ మరియు ఆఫీసులలో ప్రతి వ్యక్తి ఏఏ అంశాలు చేయవచ్చో మరియు జీవనశైలి ఎన్నికలతో ఒక ముఖ్య విషయమైన హ్యాండ్ ప్రింట్స్ను పెంచుట మరియు ఫూట్ ప్రింట్స్ను తగ్గించుటపై దృష్టి.

భోగి-9 & 10: బయో టెక్నాలజి విభాగము (DBT) : భారత సర్కార్ ద్వారా ఉంచబడిన ప్రదర్శన, జీవ-సంపదల కొరకు బయో టెక్నాలజి, ప్రకృతి సంరక్షణ మరియు రసాయన ఈకోలాజి(CHEMICAL ECOLOGY) మరియు భారత పరిశోదన మరియు బయో టెక్నాలజి విభాగ అభివృద్ధి కొరకు చేపట్టిన అంశాలు.

భోగి-11: నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (NIF) : NIF ద్వారా గుర్తించిన ఆవిష్కరణలు ప్రదర్శనలో ఉంచుట, సామాన్య మనుష్యులు మరియు వినూత్న ప్రొజెక్టుల ద్వారా ఔగ్మెంటెడ్ రియాలిటీ (AUGMENTED REALITY) టెక్నిక్లను ప్రదర్శనలో ఉంచుట. సైన్స్ & టెక్నాలజి విభాగంలో ఆవిష్కరణలు , సైన్స్ ఎడ్యుకేషన్, DST స్కాలర్షిప్ లు & స్కీమ్ లు, సైన్స్ & టెక్నాలజి లో కెరీర్ మొ... అంశాలు ప్రదర్శించబడింది.

భోగి -12 : తరగతి 4 మరియు అంతకు క్రింది విద్యార్థులకు, ఆహ్లాదకరమైన కార్యాలు, విజ్ఞాన శాస్త్రము, లెక్కలు మరియు పర్యావరణానికి సంబందించిన ఆటలు మరియు పజిల్స్ కొరకు కిడ్స్ జోన్ నిర్మించబడింది.

భోగి-13: తరగతి 5 నుండి 10 లకు పరిశోదనలకు మరియు పర్యావరణ విజ్ఞాన మరియు లెక్కలు అంశాలతో కూడిన కార్యాలను అర్థం చేసుకొనుట మరియు ఆహ్లాద రూపంలో జోయ్ ఆఫ్ సైన్స్(JOY OF SCIENCE) హాండ్స్ ఆన్ ల్యాబ్ (HANDS ON LAB) ఏర్పరచట మైనది. టీచర్లను ఓరియంట్ చేయుటకు ట్రెనింగ్ సదుపాయం కలదు.

SECAS ప్రయాణించు చోటున, వయస్సుకు అనుగుణంగా, సందర్శకులను ఉత్తేజితులను చేయుటకు పలు కార్యాల ద్వారా దాని అంశాలను పునః ప్రవేశ పెట్టటమైంది. ఉత్తేజకరమైన మరియు ఎదురు చూడదగిన దూర ప్రదేశాల(OUT REACH) ప్రోగ్రామ్ లను సామాన్య పాఠశాలలో/సంస్థ లలో నిర్వహించటం మరియు రైల్వే ప్లాట్ ఫామ్ లపై కార్యాలు. దీనికి తోడు పాఠశాలకు మరియు సందర్శకుల కొరకు విషయ పరిజ్ఞానం గల టేక్-ఎవే వస్తువులను ఉంచటం జరిగింది.

DST, ఈ SECAS అంశాన్ని భారతదేశమున ప్రదర్శించుటకు విక్రమ్ ఏ సారాభాయి కమ్యూనిటి సైన్స్ సెంటర్ (VASCSC), అహ్మదాబాద్ కు అప్పగించటమైనది. VASCSC యొక్క టీమ్ లో అర్హులైన, ట్రెనింగ్ గల మరియు మిక్కిలి ఉస్సుకత గల సైన్స్ కమ్యూనికేటర్ లు, రైలు తో పాటు ప్రయాణిస్తూ, ప్రదర్శన ను విశదీకరిస్తూ, ప్రశ్నలకు జవాబులిస్తూ, సందర్శకుల ప్రయోజనార్ధం మరియు వివిధ కార్యాలను నిర్వహిస్తారు.

ఈ ప్రదర్శన ముఖ్యంగా విధ్యార్థులు, అధ్యాపకులకు ఉంచటం జరిగింది. పలు వివరాల కొరకు వెబ్ సైట్ www.sciencexpress.in ను సందర్శించగలరు.

ఈ ప్రదర్శన సందర్శించుట మరియు ప్రశ్నలు, జవాబుల కొరకు, మీరు ఈ మైల్ sciencexpress@gmail.com ను లేదా 09428405407 రైలు యొక్క టీమ్ ను సంప్రదించవచ్చు.

సంబంధిత డిపార్ట్మెంట్లకు, మీడియా, సంస్థలు మరియు ప్రతిఒక్కరు, ఎవరైతే ఈ పట్టాలపై ప్రదర్శనను సందర్శకుల దర్శనం కొరకు సహాయపడ్డారో వారందరికి టీమ్ SECAS కృతజ్ఞత తెలుపుతుంది.

**గమనిక :**

- ఈ ప్రదర్శన ప్రతి ఒక్కరిది.
- ప్రదర్శన వీక్షించుటకు ఏ విధమైన ప్రవేశ ఫీజు లేదు.
- ఈ కింది వస్తువులు సైన్స్ ఎక్స్ప్రెస్ ప్రదర్శన యందు నిషేదము

  మొబైల్, కెమెరాలు, బ్యాగ్ లు, అగ్గి పెట్టేలు, సిగరెట్ లు, బీడీలు, పొగాకు, వాటర్ బాటిల్లు, ఏ విధమైన ద్రావణాలు మరియు యెటువంటి పదునైన వస్తువులు.
- స్థలం : మీ సిటీ నందు గల స్టానిక రైల్వే స్టేషన్.
- సమయం : 10:00 A.M నుండి 5:00 P.M
- మీ సమీప స్థలంలో రైలు ఆగు తేదీల కొరకు SHEDULE ను చూడగలరు.